క్లుప్తంగా

అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

రేగిడి: మండలంలోని అంబఖండి అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రేజేటి సత్తి బాబుశర్మ, వంశీకృష్ణ శర్మల ఆధ్వర్యంలో క్షీరా భిషేకాలు చేపట్టారు. అనంతరం భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. అంబఖండితో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సత్కారం..



హేమలతను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

రాజాం: పట్టణంలోని సారథి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయు రాలిగా పనిచేస్తున్న బి.హేమలతను బుధ వారం ఘనంగా సత్కరించారు. పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయురాలిగా ఎంపికైన హేమల తను సహచర ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం బి. మాధురి, తదిత రులు పాల్గొన్నారు.

బీఎల్ఓలు రిజిస్టర్లు అప్‌డేట్ చేయాలి



బీఎల్ఓలకు సూచనలు చేస్తున్న చుక్క శ్రీనివాసరావు

బొబ్బిలి: ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుస రించి బూత్‌లెవెల్ అధికారులంతా తమ రిజిస్ట ర్లను అప్‌డేట్ చేస్తూ ఉండాలని ఓటరు జాబితా సవరణ పర్యవేక్షకులు చుక్క శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పిరిడిలో బీఎల్ ఓలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు. రిపీటెడ్, మల్టిపుల్ ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ఓట్ల తొలగింపులో పారదర్శ కత పాటించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిం చేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎస్సీ వర్గీకరణపై వినతి



ఎమ్మెల్యే శంబంగికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బొబ్బిలి: ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మార్పీ ఎస్ జిల్లా కన్వీనర్ బొద్దాన అప్పారావు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీ కరణపై త్వరగా బిల్లు పాస్ చేసేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కింతలి రాము, కాగాన సునీల్‌కుమార్, పిల్లి శంకర రావు, చంటి, తదితరులు ఉన్నారు.

ఓటర్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు



ఆన్‌లైన్‌లో వివరాలు పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి

బాడంగి: ఎన్నికల కమిషన్ ఆదేశాలతో గతనె లలో చేపట్టిన ఇంటింటి ఓటర్ల సర్వేలో బీఎల్ ఓలు సేకరించిన ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. స్థానిక రెవెన్యూ కార్యా లయంలో సర్వే వివరాలతో కూడిన ఫారాలను ఎన్నికల అధికారి విజయ్ బుధవారం ఆన్‌లై న్‌లో నమోదు చేశారు. మండలంలో నెల రోజుల పాటు నిర్వహించిన సర్వేలో 421 ఫారం-6లు, 778 ఫారం-7లు, 603 ఫారం -8 క్లెయిమ్‌లు వచ్చినట్లు తహసీల్దార్ అజూరఫీజాన్ తెలిపారు. వాటిన్నింటిని బీఎల్ ఓలతో సమగ్రంగా విచారణ చేయించి ఆన్‌లై న్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు.

అన్నదానం

రేగిడి: మండలంలోని వావిలవలస శ్రీరామ ధర్మ క్షేత్రంలో వారణాశి జగన్నాథస్వామి ఆధ్వ ర్యంలో బుధవారం అన్నదానం నిర్వహిం చారు. దాతల సహకారంతో అన్నదానం చేప డుతున్నట్లు జగన్నాథస్వామి తెలిపారు.

గోకుల కృష్ణ.. గోపాల కృష్ణ..

తల్లులకు బాలకృష్ణుడిగా.. చిన్నారులకు చిలిపి కృష్ణుడిగా.. స్త్రీలకు గోపికా వల్ల భుడిగా.. పెద్దలకు గీతాకారుడిగా... ఇలా ప్రతి ఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువైన శ్రీకృష్ణుడి జన్మది నాన్ని వాడవాడలా బుధవారం ఘనం గా జరుపుకున్నారు. మహిళలు వేకువ జామునే లేచి ఇళ్లకు మామిడి తోర ణాలు కట్టి.. బాలకృష్ణుడికి ఆహ్వానం పలుకుతూ పాదముద్రికలు వేశారు. అలాగే తమ చిన్నారులను బాలకృష్ణుడి వేషధారణలో అలంకరించారు. గ్రామాల్లో సాయంత్రం నిర్వహించిన



రాజాం: బొద్దాంలో శ్రీకృష్ణునికి పూజలు చేస్తున్న అర్చకుడు

ఉట్టికొట్టే సంబరాల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

– బొబ్బిలి/రాజాం నెట్‌వర్క్



రాజాం సిటీ: చిన్నికృష్ణుడు వేషధారణలో చిన్నారి



తెర్లాం: అంగన్‌వాడీ కేంద్రం-5లో కృష్ణాష్టమి వేడుకల్లో ప్రీస్కూల్ పిల్లలు, సిబ్బంది



బొబ్బిలి: పాతబొబ్బిలి అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి



రామభద్రపురం: చొక్కాపువీధిలో ఆకట్టుకున్న శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు



తెర్లాం: శ్రీకృష్ణుని ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రామభద్రపురం: పాడివానివలసలో శ్రీకృష్ణునికి పూజలు చేస్తున్న భక్తులు



రాజాం : కంచరాంలో శ్రీకృష్ణుడి ఊరేగింపు



సంతకవిటి: వాసుదేవపట్టణంలో చిన్నికృష్ణుడికి ఊయల ఊపుతున్న మహిళలు



రాజాం సిటీ: శ్రీకృష్ణుడికి పూజలు చేస్తున్న ప్రభోద సేవా సమితి సభ్యులు

అప్రమత్తతతోనే వ్యాధులు దూరం

- వర్షాకాలంలో రోగాలు ప్రబలే ప్రమాదం..
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

రాజాం సిటీ: వానాకాలం.. వ్యాధుల కాలం.. సీజ నల్ వ్యాధులు సైతం ప్రజలను పీడిస్తున్నాయి. ఇళ్ల పరిసరాల్లో పరిశుభ్రమైన వాతావరణం లేకపోవ డంతో పాటు వ్యాధులపై అవగాహన లేక ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ఈ కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు దరి చేరకుండా అడ్డుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుంది. కేవలం కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే రోగాలకు దూరంగా ఉండవచ్చు. ఆరుబయట ఆహార పదార్థాలు తినకూడదు. అలాగే వర్షంలో తడవకపోవడం.. వేడి నీరు తాగడం వల్ల వర్షాకాలంలో రోగాల బారి నుంచి తప్పించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

కామెర్లు....

కాలేయంలో వైరస్ ఇన్‌ఫెక్షన్ రావడమనేది వర్షాకాలంలో సర్వసాధారణ విషయం. ఈ వ్యాధి కలుషిత నీటితో సోకుతుంది. హెపటైటిస్ వైరస్ వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. మూత్రం పసుపు పచ్చగా ఉండడం, కళ్లు సైతం పసుపు వర్ణంలోకి మారతాయి. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే ఆస్పత్రికి వెళ్లాలి.

మలేరియా, డెంగీ, చికున్‌గున్యా....

జ్వరం తీవ్రంగా ఉన్నప్పుడు శరీరం వణుకుతుంది. పిల్లల్లో చలిజ్వరం ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్ర దించాలి. ఇది మలేరియా వ్యాధి లక్షణంగా భావిం చవచ్చు. డెంగీ, చికున్‌గున్యా వ్యాధులతో ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. చిన్నారుల్లో తలనొప్పి, తుమ్ములు, తీవ్ర జ్వరం, వెన్నునొప్పి, శరీరంమీద పొక్కులు కనిపిస్తాయి. కాళ్లు, కీళ్లలో నొప్పి ఉంటుంది. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యసహాయం పొందాలి.

టైఫాయిడ్....

టైఫాయిడ్ రావడానికి ప్రధాన కారణం కలుషిత నీరు, ఆహారం. ఇది త్వరగా సంక్రమించే వ్యాధి. దీర్ఘకాలం జ్వరం, కడుపులో నొప్పి, తలనొప్పి వస్తే టైఫాయిడ్‌గా పరిగణించాలి. శరీరం మీద దద్దుర్లు కూడా వస్తాయి. ఈ సమయంలో పిల్లలకు ఎక్కు వుగా ద్రవాలు తాగించాలి. వ్యాక్సినేషన్ చాలా వరకు ఈ వ్యాధిని నివారిస్తుంది.



వాసవీనగర్‌లో పేరుకుపోయిన వర్షపునీరు.

జాగ్రత్తలు తప్పనిసరి..



వానాకాలంలో అనేక వ్యాధులు సోకే అవకాశం ఉంటాయి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఈ ప్రభావం ఎక్కువ. వానల్లో తడిస్తే జలుబుతో పాటు నిమోనియా వచ్చే అవ కాశం ఉంది. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు బయట చిరుతిళ్లు మానేయాలి. రోజూ నీటిని వేడిచేసి చల్లా ర్చిన తర్వాత తాగాలి.

ఎం.కోటేశ్వరరావు, చిన్నపిల్లల వైద్యుడు, ప్రాంతీయ ఆస్పత్రి, రాజాం.

జలుబు, దగ్గు, వైరల్ జ్వరం....

వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు సాధారణ జలుబు వస్తుంది. జ్వరం, దగ్గు, జలుబు, ముక్కు కారడం, ఒంటి నొప్పులు దీని లక్షణం. ఎయిర్ కండీషన్ వల్ల కూడా జలుబు రావచ్చు. ఎయిర్ కండీషన్ ఫిల్టర్ పరిశుభ్రంగా ఉం చుకోవాలి. పిల్లల్లో ఆస్తమా రావడానికి జలుబు ఓ కారణంగా చెప్పవచ్చు. పిల్లి కూతలు, శ్వాస తీసుకో వడంలో ఇబ్బంది అనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్ర దించాలి.

అతిసార...

డయేరియా (అతిసార) అనేది కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా వస్తుంది. డయేరియా సోకితే ఎలక్ట్రాల్ పౌడర్‌ను నీటిలో కలిపి తాగించాలి. తీవ్ర మైన డయేరియా ఉన్నప్పుడు ద్రవపదార్థాలను తీసుకోవాలి. రోగికి విశ్రాంతిని ఇస్తే కోలుకునే వీలుంటుంది.

గ్యాస్ట్రో ఎంటరైటిస్....

కలుషిత నీరు తాగడం వల్ల పేగులకు ఇన్‌ఫెక్షన్ సోకుతుంది. జ్వరం, వాంతులు, విరేచనాలు, ఆకలి లేకపోవడం దీని లక్షణం. శరీరంలో నీటి శాతం తగ్గుతుంది. పిల్లల్లో ఈ లక్షణాలు కనబడితే ఆలస్యం చేయకుండా ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించాలి.

చర్మ సమస్యలు...

ఫంగస్, బ్యాక్టీరియా కారణంగా చర్మ వ్యాధులు వస్తాయి. ఈ సమస్యలు రాకుండా చర్మాన్ని పరిశు భ్రంగా ఉంచుకోవాలి. రాత్రి వేళల్లో కోల్డ్ క్రీములు రాసుకుంటే మేలు. వీలైనంత తేమ ఉండే ప్రదే శాల్లో ఉంటే మంచిది.

ఎమ్మెల్యే పరామర్శ

రాజాం: మండలంలోని కంచరాం గ్రామ సచివా లయ కన్వీనర్ గెడ్డాపు అప్పలనాయుడుని ఎమ్మెల్యే కంబాల జోగులు బుధవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన రాజాంలోని అమృత హాస్పిటల్‌లో చికిత్స చేయించుకున్నారు. కోలుకుంటున్న అప్పలనాయుడుని ఆస్పత్రిలో ఎమ్మెల్యే పరామర్శించి యోగాక్షేమాలు తెలుసుకు న్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ రాజాం రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాల నాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు బండి నర్సింహులు, వైస్ ఎంపీపీలు నక్క వర్షిణి, యాలాల వెంకటేష్, నాయకులు వంజరాపు విజయ్‌కుమార్, నక్క శ్రీను, తదితరులు ఉన్నారు.



అప్పలనాయుడుని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు, తదితరులు

రూ. 88 లక్షలతో అభివృద్ధి పనులు

రాజాం: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. సారధిలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా ఆరు వార్డులకు రూ. 88 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో బుచ్చింపేట, సత్యనారాయణపురం, మిర్తిరెడ్డికాల నీ, ఇందిరమ్మకాలనీ, ఆదర్శనగర్, లచ్చయ్యపేట గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగుకాలువలు నిర్మిం చనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, మేనేజర్ ఎంపీ నాగరాజు, వెంకట్, భాగ్యలక్ష్మి, తోట తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కంబాల జోగులు

మండల అభివృద్ధే లక్ష్యం

- ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు

రామభద్రపురం: మండలాన్ని అన్ని విధాలా అభివృ ద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎం పీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. మండల పరి షత్ కార్యాలయంలో ఎంపీడీఓ రమామణి, తహసీ ల్దార్ రాజారావు, హౌసింగ్ ఏఈ సింహాచలంనా యుడుతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో అభి వృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రజా సమస్యలు శాశ్వత పరిష్కారానికి మనమంతా సమన్వయంతో పనిచేద్దామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ మంజూరు కావాలంటే కుటుం బంలో లేదా గ్రామాల్లో ఎవరైనా మృతి చెందితే తప్ప కొత్త పింఛన్లు మంజూరు అయ్యేవి కాద న్నారు. ఫలితంగా అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పిం ఛన్లు కోసం నెలల తరబడి ఎదురుచూసే దుస్థితి ఉండేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హుల ఇంటి వద్దకే నూతన పింఛన్లు పంపిణీ చేయడంతో వృ ద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా హౌసింగ్ అధికా రులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాదరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు

నిత్యం ట్రాఫిక్ తిప్పలు



రామభద్రపురం జాతీయ రహదారిలో ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

రామభద్రపురం: మండల కేంద్రమైన రామభద్ర పురం అంతరరాష్ట్ర కూడలి కావడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ప్రజలను వేధిస్తునే ఉంది. రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది తప్ప పరిష్కారం కావడం లేదు. ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయం నుంచి అటు బొబ్బిలి జంక్షన్, ఇటు సాలూరు వెళ్లే రహదారి చివరి వరకు ఆక్రమణలు పెరిగిపోవడంతో 40 అడుగుల రోడ్డు కాస్తా 20 అడుగులకు కుదించుకుపోయింది. రోడ్డుపైకి వచ్చిన దుకాణాలతో పాటు వాటి ముందు వాహనాల పార్కింగ్ చేస్తుండటంతో రోడ్డు మరింత ఇరుకుగా మారింది. దీంతో వాహనాలు గంటల తర బడి ముందుకు సాగని పరిస్థితి నెలకొంది.

సేవలు విస్తృతం చేయాలి

రాజాం సిటీ: వాసవీ క్లబ్ మన రాజాం–సారథి ద్వారా సేవలు మరింత విస్తృతం చేయాలని ఆ క్లబ్ గవర్నర్ ఆత్మకూరు సతీష్ అన్నారు. మండల పరిధి పొగిరి లెప్రసీ ఆస్పత్రిలోని రోగులకు బుధవారం ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, సభ్యులంతా సం ఘటితమై వాసవీక్లబ్ బలోపేతానికి చర్యలు చేపట్టా లని, తద్వారా మరిన్ని సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గ్రంథి రవికుమార్, బంగారుబాబు, లక్ష్మణరావు,రాజా, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న వాసవీక్లబ్ సభ్యులు

రాజాం - పాలకొండ రోడ్డుకు మహర్దశ



అభివృద్ధి చెందనున్న రోడ్డు ఇదే..

రేగిడి: రాజాం నుంచి పాలకొండకు వెళ్లే ప్రధాన రహదారికి మహర్దశ పట్టనుంది. మండలంలోని చిన్నయ్యపేట జంక్షన్ నుంచి రాజాం జీఎంఆర్ ఐటీ వరకు కొత్త రోడ్డు నిర్మించనున్నారు. ఇందు కోసం రూ. 9 కోట్లు ఆర్అండ్‌బీ నిధులు మంజూరై నట్లు ఆర్అండ్‌బీ ఏఈ నాగభూషణరావు తెలి పారు. ఈనెల 8న ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ చేతులమీదుగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో ఇటు విజయనగరం నుంచి అటు పార్వతీపురం మన్యం జిల్లాకు సౌకర్యవంతంగా రాకపోకలు సాగించవచ్చన్నారు.

ఘనంగా షిర్డీసాయి ఆలయ ప్రారంభోత్సవం

రాజాం: మండలంలోని మొగిలివలసలో నూత నంగా నిర్మించిన షిర్డీసాయి ఆలయ ప్రారంభో త్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం గోపూజ, పం చగవ్యప్రాసన, ప్రతిష్ఠా సంకల్పం, యాగశాల ప్రవేశం, అంకురారోపణం, కర్మకుటీస్థాపనం, మండపారాధన, వాస్తుహోమం, నవగ్రహ, యోగిని, అగ్నిస్థాపనం, తదితర పూజా కార్యక్ర మాలు చేపట్టారు. అనంతరం బాబా చిత్రప టాన్ని గ్రామంలో ఊరేగించారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

వంగర: మండల పరిధిలోని అరసాడలో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ గురువారం ప్రారంభిస్తారని ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రూ. 2.47 కోట్లతో నిర్మించనున్న పీహెచ్‌సీ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.



ప్రారంభానికి సిద్ధమైన సచివాలయ భవనం

విస్తారంగా వర్షాలు

సంతకవిటి: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం విస్తారం గా వర్షాలు పడ్డాయి. సంతకవిటి, గోళ్లవలస, ఎం.ఆర్ అగ్రహారం, తదితర గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా కనిపించారు. వరి పంటకు ఈ వర్షం ఎంతో ఉప యోగమని అన్న దాతలు తెలిపారు.